మనం
వరంగల్
ఉమ్మడి జిల్లా అనుబంధం
శనివారం, సెప్టెంబర్ 2 2023 పేజీలు

భారత వజ్రోత్సవాలను పురస్కరించుకొని జిడబ్ల్యూఎంసీ ఆధ్వర్యంలో

# పెద్దఎత్తున కార్యక్రమాలు చేపట్టాం

## నగర మేయర్ గుండు సుధారాణి



**జిడబ్ల్యూఎంసీ, సెప్టెంబర్ 1, మనం న్యూస్ :** స్వతంత్ర భారత వజ్రోత్సవాలను పురస్కరించుకొని జిడబ్ల్యూఎంసీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున కార్యక్రమాల చేపట్టామని నగర మేయర్ గుండు సుధారాణి ఒక ప్రకటన లో తెలిపారు. భారత దేశ 75 సంవత్సరాల వజ్రోత్సవాల ముగింపు ఉత్సవాలు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారికంగా ఘనంగా హైద్రాబాద్ లో నిర్వహిస్తున్న నేపథ్యంలో మేయర్ గ్రేటర్ వరంగల్ లో గత ఆగస్టు మాసంలో 15 రోజుల పాటు చేపట్టిన కార్యక్రమాల గురించి వివరించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్ రావు పిలుపు మేరకు స్వతంత్ర భారత వజ్రోత్సవాలను అడుగడుగునా దేశభక్తి భావన, స్వాతంత్ర్య స్ఫూర్తి ప్రజలందరిలో మేల్కొలిపే విధంగా జిడబ్ల్యూఎంసీ ఆధ్వర్యంలో గత సంవత్సరం ఆగస్టు 8 నుంచి 22 వరకు 'స్వతంత్ర భారత వజ్రోత్సవ ద్వి సప్తాహం ' కార్యక్రమాలను 66 డివిజన్ లలో అంగరంగ వైభవంగా నిర్వహించి పాఠశాల విద్యార్థులు ఉద్యోగులు, ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు యువతీ యువకులు, యావత్ గ్రేటర్ వరంగల్ ప్రజలు ఈ ఉత్సవాలల్లో ఉత్సాహంగా పాలుపంచుకోన్నారన్నారు.

దేశంలోనే 15 రోజులపాటు స్వతంత్ర భారత వజ్రోత్సవాలు అంబరాన్నంటేలా నిర్వహించిన ఏకైక రాష్ట్రం తెలంగాణ. ఈ ఘనత మన ప్రియతమ ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందన్నారు. భారత స్వాతంత్ర వజ్రోత్సవాల జ్ఞాపకార్థం జిడబ్ల్యూఎంసీ ప్రాంగణంలో అశోక స్థూపాన్ని ఏర్పాటుచేసి మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు, రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ భాస్కర్, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగిందని తెలిపారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏండ్లు పూర్తవుతున్న సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధులు, మహనీయుల త్యాగాలు, పోరాట ఫలాలు నేటి తరానికి అర్థమయ్యేలా, దేశభక్తిని ద్విగుణీకృతం చేసేలా గ్రేటర్ వరంగల్ వ్యాప్తంగా ప్రజాప్రతినిధులు, కార్పొరేటర్ల సహకారంతో కార్యక్రమాలు ఘనంగా నిర్వహించామన్నారు. బల్దియా ఆధ్వర్యంలో గ్రేటర్ పరిధిలోని 66 డివిజన్లలో 2.20 లక్షల గృహాలకు జాతీయ జండాలను ఉచితంగా పంపిణీ చేసి గడప గడపకూ, వాడ వాడలా జాతీయ పతాకాన్ని ఎగురవేసేలా చర్యలు తీసుకున్నామన్నారు. బల్దియా పరిధిలోని 66 డివిజన్లో దేశభక్తి చాటే విధంగా ప్రజా ప్రతినిధులు, కార్పొరేటర్ల సహకారంతో నగర ప్రజలు యువతి, యువకులు ఉద్యోగులను భాగస్వాములు చేస్తూ ఫ్రీడమ్ ర్యాలీలు, సామూహిక జాతీయ గీత ఆలాపన ఘనంగా చేయడం జరిగిందని అన్నారు. బల్దియా పరిధిలోని వినాయక్ నగర్, బాలసముద్రంలలో 75 సంవత్సరాల ఆకారంలో మొక్కలు నాటి ఫ్రీడమ్ పార్కులు ఏర్పాటు చేశామని తెలిపారు. 75 సంవత్సరాల స్వాతంత్ర వజ్రోత్సవాల పెద్ద బెలూన్లను ఎగురవేయడం జరిగిందని, క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహించాలని ఉద్దేశంతో బల్దియా పరిధిలోని హనంకొండ, వరంగల్ నగరాలలో ఫ్రీడమ్ క పోటీలు నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. గ్రేటర్ వరంగల్ లోని క్రిస్టియన్ కాలనీ, పలువేల్పుల తదితర

-మిగతా 2లో

మౌనం వీడి నిర్భయంగా

# షీ టీమ్స్‌కు ఫిర్యాదు చేయండి

## వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్



**వరంగల్, సెప్టెంబర్ 1, మనం న్యూస్ :** ప్రత్యక్షంగాని లేదా పరోక్షంగాని ఆకతాయిలతో లైంగిక వేధింపులకు గురౌవుతున్న అమ్మాయిలు, మహిళలు ఇకనైనా మౌనం వీడి నిర్భయంగా షీ టీమ్స్ కు ఫిర్యాదు చేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ మహిళలకు సూచించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ షీ టీమ్స్ పనితీరుపై వరంగల్ పోలీస్ కమిషనర్ పత్రికా ప్రకటన విడుదల చేసారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ తెలంగాణ ఉమెన్ సేఫ్టీ విభాగం అధ్వర్యంలో పనిచేస్తున్న వరంగల్ పోలీస్ కమిషనరేట్ షీ టీమ్స్ యువతులు, మహిళల రక్షణకై నిరంతరం శ్రమిస్తున్నారని. ముఖ్యంగా ఆన్లైన్, ఎక్కడైనా ఎప్పుడైనా అమ్మాయిలు, మహిళలను వేధించే ఆకతాయిల పట్ల వరంగల్ షీ టీమ్స్ పోలీసులు కఠిన వ్యవహరిస్తునే చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నారని. షీ టీమ్స్ పనితీరుపై మహిళలకు మరింత నమ్మకం పెరగడంతో ఆకతాయిలపై మహిళలు, యువతులు చేస్తున్న ఫిర్యాదుల సంఖ్య ఘననీయంగా పెరిగిందని. ముఖ్యంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఈ సంవత్సరంలో జనవరి మాసం నుండి ఆగస్టు 31 తేది వరకు 208 ఫిర్యాదులు అందగా విచారణ అనంతరం 21 మంది పోకిరీలపై క్రిమినల్ కేసులు నమోదు చేసి 134 మంది అరెస్టు చేయగా, 105 మందిపై పెట్టీ కేసులు నమోదు కాగా, 82 మందికి షీ టీం కార్యాలయములో కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. గడిచిన ఆగస్టు మాసంలో 25 ఫిర్యాదులు రాగా, ఇద్దరుపై క్రిమినల్ కేసులు, 15 మంది పెట్టీ కేసులు మరో 8 మందికి కౌన్సిలింగ్ నిర్వహించారు. రైల్వే స్టేషన్, బస్టాండ్, ఆలయాలు, పబ్లిక్ గార్డెన్స్, పాఠాశాలలు, కళాశాలలు, షీ టీమ్స్ అధ్వర్యంలో మహిళల భద్రత కోసం తీసుకుంటున్న చర్యలపై అవగాహన సదస్సులు నిర్వహించబడ్డాయి.



మంత్రి ఎర్రబెల్లి ఇలాకాలో

# డంపింగ్ యార్డు కరువు

**-రోడ్డును కమ్మేసిన పొగ**
**-ప్రధాన రోడ్ల పక్కనే చెత్తకుప్పలు**
**-కంపుకొడుతోందంటున్న స్థానికులు, వాహనదారులు, రైతులు**

**పర్వతగిరి, సెప్టెంబర్ 1, మనం న్యూస్ :** ప్రజారోగ్యమే లక్ష్యంగా పల్లెలు, పట్టణాల్లో మెరుగైన పారిశుధ్యానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుంది. పల్లెల్లోనూ పారిశుధ్యం పెంపొందించేలా తెలంగాణ ప్రభుత్వం ప్రతి గ్రామంలో డంపింగ్ యార్డ్ ఉండాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలోనే ప్రతి గ్రామ పంచాయతీకి డంపింగ్ యార్డ్ నిర్మాణం చేయాలని సంబంధిత శాఖ అధికారులకు సూచించింది. దీంతో గ్రామ పంచాయితీ పరిదిలో డంపింగ్ యార్డ్ నిర్మాణం చేపట్టి చెత్త నిర్వహణ ప్రారంభించారు. ఎన్ఆర్ఈజీఎస్ నిధులను ఊతం చేసుకుని ప్రతీ గ్రామపంచాయతీలో ఊరికి దూరంగా నిరర్థకంగా ఉన్న ప్రభుత్వ భూములను గుర్తించి వాటిలో డంపింగ్ యార్డుల ఏర్పాటును కార్యాచరణలో పెట్టింది. కానీ తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణా భివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖామంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు స్వగ్రామమైన వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలో పారిశుధ్యం అటకెక్కింది. ప్రధాన రోడ్ల పక్కనే చెత్తకుప్పలు పేరుకునిపోయి దుర్వాసన వెదజల్లుతోందని స్థానికులు వాపోతున్నారు. దీంతో రోడ్ల వెంబడి వెళ్లాలంటేనే ముక్కుమూసుకు వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. దీనికి తోడు రోడ్డుపై వేసిన కుళ్లిన పదార్థాలను పందులు, కుక్కలు చెల్లాచెదారం చేసి దుర్వాసనకు కారణమౌతున్నాయని ప్రజలు, వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

-మిగతా 2లో



## ఎమ్మెల్యే నరేందర్ కు కృతజ్ఞతలు తెలిపిన పలు కాలనీల ప్రజలు



**వరంగల్ శివనగర్, సెప్టెంబర్ 1, మనం న్యూస్ :** వరంగల్ వరద ముంపుకు గురికాకుండా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఇప్పటికే చర్యలు చేపట్టి శివనగర్ లో అండర్ గ్రౌండ్ డక్ట్ నిర్మాణం జరిపి ముంపుకు గురికాకుండా చూసారు అందులో భాగంగా వరంగల్ పూర్తిగా ముంపుకు గురికాకుండా అండర్ గ్రౌండ్ డక్ట్ నిర్మాణం కొరకు 158 కోట్లు మంజూరు చేయించిన సందర్భంగా ముంపు ప్రాంతాలైన సాయినగర్, బృందావన్, ఎన్‌టిఆర్ నగర్, సంతోషిమాత కాలనీ ప్రజలు శుక్రవారం కార్పొరేటర్ గందే కల్పన నవీన్ ఆధ్వర్యంలో శివనగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ని కలిసి కృతజ్ఞతలు తెలిపి బొకే ఇచ్చి శాలువతో సన్మానించారు

## మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు

**కాజీపేట, సెప్టెంబరు 1, మనం న్యూస్ :** మద్యం సేవించి వాహనాలు నడిపిన నలుగురు వ్యక్తులకు రెండు రోజుల జైలు శిక్ష రెండవ తరగతి మెజిస్ట్రేట్ విధించినట్లు మడికొండ సిఐ గుజ్జేటి వేణు తెలిపారు. కాజీపేట మండలం మడికొండ చౌరస్తాలో శుక్రవారం మడికొండ పోలీసులు జరిపిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలో మడికొండకు చెందిన ఆడపు శ్రావణ్ కుమార్, ఎండి సలీం, జిట్టా శ్రీనివాస్, రాపోలు హనుమంతులకు శిక్ష పడ్డట్లు సిఐ తెలిపారు. వారిని మహబూబాబాద్ జైలుకు పంపినట్లు ఆయన తెలిపారు. వాహనదారులు మద్యం సేవెంచి వాహనాలు నడిపి ప్రమాదానికి గురికావొద్దని ఇన్స్పెక్టర్ వేణు తెల్పినారు. కార్యక్రమంలొ ఎస్ఐ లు రాజబాబు, దివ్య, హెడ్ కానిస్టేబుల్ జయరాజు, కోర్ట్ కానిస్టేబుల్ రాజేష్ పాల్గొన్నారు.

## మంత్రి ఎర్రబెల్లి ఇలాకాలో ....

**మొదటి పేజీ తరువాయి....** మండల కేంద్రంలోని స్మశాన వాటిక మూల మలుపు సమీపంలో రోడ్డు పక్కన పడేసిన చెత్తకు నిప్పంటించడంతో రోడ్డంతా పొగ కమ్మేసింది.దీంతో ఎదురుగా వచ్చే వాహనాలు కన్పించక వాహనదారులు ఇక్కట్లు పడ్డారు. పల్లె ప్రగతి పేరిట పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టినా రోడ్ల పక్కన మాత్రం చెత్త దర్శనమిస్తోంది.పర్వతగిరి మండల కేంద్రానికి డంపింగ్ యార్డ్ లేకపోవడంతో పారిశుధ్య సిబ్బంది ప్రతీ రోజు చెత్తను తెచ్చి రోడ్ల పక్కన పడేస్తున్నారు. పర్వతగిరి నుంచి నెక్కొండ వెళ్లే రహదారిలో వున్న మూల మలుపు వద్ద రోడ్డుపక్కనే రోజు వారి చెత్తాచెదారం గుట్టలుగా పేరుకుపోవడంతో ఆ ప్రాంతం అంతా దుర్గంధం వ్యాపించింది. రాత్రి వేళల్లో హెూటళ్ల నిర్వాహకులు వ్యర్థాలను పారబోస్తు చెత్త సంచుల్లో సేకరించిన వ్యర్థాలను హెూటల్ వ్యాపారులు కట్టి రోడ్డు పక్కనే వదిలేస్తున్నారు, కుక్కలు, పందులు చెత్త కుప్పల్లో తిరగడంతో అపరిశుభ్రత నెలకొంటోంది దీంతో పాదాచారులు, వాహనదారులు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.చెత్త ఎక్కువ మోతాదులో నిండినప్పుడే అధికారులు స్పందించి చెత్తను అక్కడే కాల్చి చేతులు దులుపుకుంటున్నారు. పల్లె ప్రగతి ఫలాలు కన్పించని గ్రామాల అధికారులను ఉపేక్షించేది లేదు. చర్యలకూ వెనుకాడేది లేదని ఓ వైపు ముఖ్యమంత్రి స్వయంగా హెచ్చరికలు చేశారు. పైగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించి పల్లె, పట్టణ ప్రగతి పనుల పురోగతిని పరిశీలిస్తానని పారిశుధ్య పనితీరు ఏ మాత్రం బాగోలేకపోయినా సహించేది లేదని చెప్పారు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి చెరువు, కాల్వ, గట్లపై ప్రధాన రహదారుల ప్రక్కన చెత్తకుప్పలు పేరుకుపోకుండా శాశ్వత పరిష్కారం కోసం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని ఆయా గ్రామాల స్థానికులు, వాహనదారులు, రైతులు కోరుతున్నారు.

## స్వతంత్ర భారత వజ్రోత్సవాలను పురస్కరించుకొని....

**మొదటి పేజీ తరువాయి....** అనాధాశ్రయాలలో పండ్లు పంపిణీ చేశామన్నారు.జాతీయతపై మహిళా సమాఖ్యలచే రంగోలి పోటీలు, కార్పొరేటర్లకు క్రీడా పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి ప్రదానం చేయడం జరిగిందని, క్రీడాపోటీలు, వక్తృత్వ పోటీలు, వ్యాసరచన పోటీలు, కవి సమ్మేళనాలు, జాతీయ భావాలను రగలించే సాంస్కృతిక కార్యక్రమాలను కూడా ఈ సందర్భంగా నిర్వహించడం జరిగిందన్నారు. జాతీయ స్వాతంత్ర వజ్రోత్సవాల ముగింపు 9 వ విడత హరితహారం కార్యక్రమంలో భాగంగా ఆగస్టు 26 వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా కోటి మొక్కలు నాటాలనే ముఖ్యమంత్రి కెసిఆర్ గారి పిలుపుమేరకు జిడబ్ల్యుఎంసీ ఆధ్వర్యంలో మంకీ ఫుడ్ కోర్ట్, హౌసింగ్ బోర్డ్, మడికొండ తదితర ప్రాంతాలలో 50 వేల మొక్కలను నాటడం జరిగిందని ఈ సందర్భంగా మేయర్ వివరించారు...

# నిరుపేద దళిత లబ్ధిదారులకు దళిత బంధు ఇవ్వాలి

**-రుణాల మంజూరు పేరిట రాజకీయం చేస్తున్నారు...**
**-రానున్న ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధం కావాలి...**
**-బిఎస్పీ రాష్ట్ర కార్యదర్శి గుండాల మదన్‌కుమార్**



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 1, మనం న్యూస్ :** గ్రామాల్లోని నిరుపేద దళిత లబ్ధిదారులకు దళిత బంధును ఇవ్వాలని బిఎస్పీ రాష్ట్ర కార్యదర్శి, నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జి గుండాల మదన్ కుమార్ అన్నారు. శుక్రవారం చెన్నారావుపేట మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. హుజరాబాద్ ఉప ఎన్నికల్లో సీఎం కేసీఆర్ దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టి దళితులందరికీ దళిత బందును అందించాడన్నారు. నర్సంపేట నియోజకవర్గంలో వెయ్యి మందికి పైగా దళిత బంధు మంజూరయ్యాయని దళిత బంధును గ్రామాల్లోని అర్హులైన పేద లబ్ధిదారులకు ఇవ్వకుండా నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి బిఆర్ఎస్ కార్యకర్తలకే మంజూరు చేస్తున్నాడన్నారు. ఒక్క దళిత లబ్ధిదారుడికి రూ. 10 లక్షలు ఇవ్వాల్సి ఉండగా రూ. 10 లక్షలను ఐదుగురు పంచుకోవాలని చాట్ల తవుడు పోసి కుక్కల కొట్లాట పెట్టిస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ కుల వృత్తిదారులకు రూ.1 లక్ష ఇవ్వాల్సి ఉండగా గ్రామానికి ఒకరి నుండి ఇద్దరినే ఎంపిక చేస్తున్నాడన్నారు. గిరిజన బంధు, ముస్లిం బందు, క్రిస్టియన్ బందుల జాడేలేదని విమర్శించారు. ఎన్నికలు సమీపిస్తుండడంతో నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి దొంగ జీవోలను తీసుకువస్తూ ఓట్ల రాజకీయం చేస్తున్నాడని ఘాటుగా విమర్శించారు. గ్రామాలలోని ప్రజలు గమనించాలని రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వానికి, నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి ఓటుతో తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని గ్రామాలలో రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న నిరుపేద లబ్ధిదారులను గుర్తించి వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి జిల్లా ప్రధాన కార్యదర్శి మాసాని రమేష్, నియోజకవర్గ నాయకులు బుర్రి సాగర్, ఒంటరి రాములు, శ్రీకాంత్, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

### ఉర్సు మడెలయ్య వేడుకలకు

# ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే నరేందర్





**వరంగల్ కరీమాబాద్, సెప్టెంబర్ 1, మనం న్యూస్ :** రజకుల ఆరాధ్య దైవము మడెలయ్య బోనం పండగ సందర్భంగా ఉర్సులో మడెలయ్య దేవాలయంలో వేడుకలకు వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ముఖ్య అతిథిగా హాజరై రజక కులస్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారి ఆరాధ్య దేవుడు మడెలయ్యను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు మడెలయ్య ఆశీర్వాదం అందరిపైన ఉండాలని తెలంగాణ ప్రభుత్వం రజకులకు 250 యూనిట్స్ ఉచిత కరెంట్, అలాగే బీసీ బందులో రజకులకు అగ్రభాగాన అవకాశం కల్పిస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. ఉర్సు బండ్ వద్దనున్న దోబీ ఘాట్ ను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మరుపల్ల రవి, డివిజన్ అధ్యక్షులు పూజారి విజయ్, డివిజన్ ముఖ్య నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# గడపగడపకి సంక్షేమ పథకాలు గడప ముందు అభివృద్ధి కార్యక్రమాలు

**వరంగల్, సెప్టెంబర్ 1, మనం న్యూస్ :** వరంగల్ పశ్చిమ నియోజకవర్గం 11, 29 వ డివిజన్లలోని పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన, కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయిన్పల్లి వినోద్ కుమార్ తోపాటు రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ పల్గొన్నారు. ఈ సందర్భంగా చీఫ్ విప్ మాట్లాడుతూ 2009 లో శాసనసభ్యుడి గా గెలిపించిన పార్టీ టిఆర్ఎస్ పార్టీ అని, టికెట్ ఇచ్చింది కేసీఆర్ అని అన్నారు. కెసిఆర్ నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజల ఆశయాలకు అనుకూలంగా పనిచేశానన్నారు. 2009 కంటే ముందు కార్పొరేటర్ గా ఉన్నప్పుడు నా డివిజన్ కు 50,000 నిధులు తీసుకురానటువంటి పరిస్థితి అని, 2009లో కూడా ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఐదు లక్షలు కూడా తీసుకురానటువంటి పరిస్థితి అని తెలంగాణ వచ్చిన తరువాత ఒక్కొక్క డివిజన్ కు 50 కోట్ల నిధులతో అన్ని రకాలుగా అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరుగుతుందన్నారు. అభివృద్ధి అనేది నిరంతరం జరిగే ప్రక్రియని కొత్త కొత్త కాలనీలు కొత్త కొత్త సమస్యలు



ఉంటాయని అన్నిటిని అధిగమించి పనిచేసినప్పుడే అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. కష్టకాలంలో, ఎల్లపుడూ ప్రజల మధ్యలో ఉండేది బిఆర్ఎస్ శ్రేణులు, గులాబీ కార్యకర్తలని అన్నారు. 40 ఏళ్ల క్రితం ఈ నియోజకవర్గంలో పేద వారందరికీ ప్రభుత్వ స్థలాలు, శిఖం భూములు, చెరువు శిఖాలు,దేవాలయాల భూములలో కమ్యూనిస్టులు గుడిసెలు వేయించే వాళ్ళని, ప్రస్తుతం ఉన్నటువంటి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆత్మగౌరవంతో ఆ గుడిసె వాసులకు పట్టాలు ఇచ్చిన ఘనత కేసిఆర్ కే దక్కుతుందన్నారు. మేము ఎవరిని కూడా విస్మరించలేదని, భద్రకాళి చెరువుకు మత్తడి పడితే అక్కడ ఉన్నటువంటి ప్రజలకు తప్పుడు సమాచారం సోషల్ మీడియా ద్వారా ఇచ్చి భయభ్రాంతులకు గురి చేసినటువంటి సోషల్ మీడియా నాయకులకు తీవ్రంగా హెచ్చరించారు. కేంద్రం నుండి పైసా తీసుకురానటువంటి వారు ఇక్కడ అనేక అకృత్యాలకు పాల్పడుతున్నారని నా సహనాన్ని పరీక్షించవద్దని అన్నారు. కరోనా విపత్కర పరిస్థితుల్లో ఇలాంటి సోషల్ మీడియా, పేపర్ టైగర్స్ ఎటుపో యారని అన్నారు. నియోజకవర్గంలో ఉన్నటువంటి 46 వేల కుటుంబాలకు అన్ని రకాలుగా అండగా ఉన్నాన న్నారు. అప్పుడు జాడ పత్తా లేని ప్రతిపక్ష నాయకులు ఎన్నికల సమయం దగ్గరికి వచ్చే వరకు ప్రజల్లో ఆగం చేసేందుకు ముందుకు వస్తున్నారన్నారు. ఎన్ని అసత్య ప్రచారాలు చేసినా కూడా మూడోసారి ముఖ్యమంత్రి కేసీఆరే అని, రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమని అన్నారు. ఈ నియోజకవర్గం లోని 11, 29 వ డివిజన్ల లో 61 కోట్ల 48 లక్షల పనులు జరిగాయని అన్నారు. రైతు రుణ విముక్తి కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు, మేయర్ గుండు సుధారాణి, జిడబ్ల్యూఎంసీ కమిషనర్ రిజ్వాన్ భాషా షేక్, కుడా చైర్మన్ సంగం రెడ్డి సుందర్ రాజ్ యాదవ్, లైబ్రరీ చైర్మన్ అజీజ్ ఖాన్ పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**స్టేషన్ఘన్పూర్, సెప్టెంబర్ 1, మనం న్యూస్ :** తాటికొండ గ్రామంలో ఇటీవల కాలంలో మరణించిన 2 వార్డు లోని ఇట్టబాయిన శ్రీనివాస్ మరణించగా ఘనపూర్ స్టేషన్ వైస్ ఎంపీపీ చల్ల సుధీర్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, కుటుంబ సభ్యులకు 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బోయినీ ఎల్లయ్య, బర్మా రాజయ్య, ఎడమ లావణ్య రమేశ్, గ్రామ పెద్దలు నారబోయిన మల్లేష్, వైట్ల బిక్షపతి, పండుగ కూశయ్య, గ్రామ సిబ్బంది, యూత్ నాయకులు నల్ల సాంబరాజు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## గంగాదేవికి భోనం తేప్పను సమర్పించిన గంగపుత్రులు (బెస్త)



**లింగాల ఘనపురం, సెప్టెంబర్ 1, మనం న్యూస్ :** మండల కేంద్రంలోని పాత చెరువులో ఉన్న గంగాదేవి ఆలయంలో గంగపుత్ర (బెస్త) ఆధ్వర్యంలో శుక్రవారం గంగాదేవికి భోనం సమర్పించారు. సాంప్రదాయ బాధంగా భోనం తయారు చేసి గంగాదేవికి చెల్లించారు. అనంతరం గంగా తెప్పను తయారు చేసి చెరువులో వదిలిన్నారు. ఈ సంవత్సరం అధిక వర్షం కురిసి చెరువులు. కుంటలు నిండినందుకు సంతోషం వ్యక్తం చేశారు. ప్రతి సంవత్సరం అధిక వర్షాలు కురిపించాలని దేవతను కోరుకున్నారు. మచ్చసంపద అధిక దిగుబడి రావాలని. గ్రామంలోని ప్రజలకును సుఖసంతోషాలతో ఉండాలని దేవతను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర (బెస్త) సంఘం అధ్యక్షులు ఇటుకల కొండయ్య.సొసైటీ అధ్యక్షులు ఇటుకల సత్యనారాయణ, బెస్త సంఘం ఉపాధ్యక్షులు బలపల శ్రవణ్ కుమార్ (సంపత్), లేల్లల శ్రీశైలం, యాదగిరి, అంజయ్య, రాజు, ఇటుకల లక్ష్మయ్య, సత్యనారాయణ, ప్రసాద్, శంకర్, బాలకృష్ణ, శంకర్, గంగాధరి రాములు, శ్రీనివాస్, ఎల్లయ్య.దీటి వెంకటయ్య, బలపల యాదగిరి తదితరులు పాల్గొన్నారు

## మొబైల్ షాప్‌లో చోరీ..



**నల్లబెల్లి, సెప్టెంబరు 01, మనం న్యూస్:** నల్లబెల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ ఎదురుగా ఉన్నటువంటి బాలాజీ సెల్ రిపేరింగ్ షాపులో గురువారం రాత్రి సుమారు రెండు గంటల సమయంలో చోరీ జరిగింది. బాలాజీ సెల్ రిపేరింగ్ షాపు యజమాని ఓదెల శివకుమార్ కథనం ప్రకారం షాప్ లో దాదాపు 50 వేల మేరకు నష్టం వాటిల్లిందని వాపోయారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అప్పుడే కాంగ్రెస్‌లో గొడవలు

**-అధినాయకత్వం ముందే బాహ బాహి**
**-ఇలాగైతే గెలవడం కష్టమే గొడవలకు కారణం ఎవరో అధిష్టానం గుర్తించాలి**

**స్టేషన్ఘపూర్, సెప్టెంబర్ 1, మనం న్యూస్ :** స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకుల మధ్య రోజు రోజుకు విభేదాలు పెరుగుతున్నాయి తప్ప సమస్యలు పోవడం లేదని.తప్పకుండా ఈసారి కాంగ్రెస్ పార్టీ గెలిచి తీరుతుందని ఒకపక్క నాయకులు, కార్యకర్తలు బల్లగుద్ది చెబుతా ఉంటే సాక్షాత్తు ఆది నాయకత్వం ముందే కాంగ్రెస్ మధ్య గొడవలకు కారకులు కావడాన్ని కొంతమంది నాయకులు ఇలాగైతే గెలవడం కష్టమే అంటూ తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీలో సింగపురం ఇందిరా, సాంబయ్య, అమృతారావు, చేపూరి వినోద్, డాక్టర్ కృష్ణ, చిరంజీవి లతో పాటు మరి కొంతమంది.ఆది నాయకత్వానికి టికెట్ కోసం అప్లై చేసుకున్నారు నియోజకవర్గస్థాయిలో ముఖ్య కార్యకర్తల సమావేశం ఈఆర్ఎల్ గార్డెన్ లో నిర్వహించారు ఎన్నికల ఇంచార్జి మరియు ముఖ్య నాయకులు జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీలు మాజీ ఎంపీలు వివిధ మండలాలు చెందిన సర్పంచులు ఎంపీటీసీలు ఎంపీపీలు నాయకులు హాజరైనారు. అదే రోజు అంతకుముందు జరిగిన సభలో పాలకుర్తి వర్ధన్నపేటలో కూడా నాయకుల మధ్య గొడవలు జరిగాయి అయితే స్టేషన్ఘన్పూర్ లో మాత్రం అందుకు భిన్నంగా సజావుగా సమావేశం జరుగుతుందని ఊహించారు.ముఖ్య నాయకులు మాట్లాడుతున్న సందర్భంలో కూడా పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీకి జై జైలు కొట్టారు మధ్యలో కొంతమందికి టికెట్ కోసం అప్లై చేసుకున్న వారికి మాట్లాడడానికి అవకాశం కూడా ఇవ్వకపోవడంతో కొంత నిరోత్సాహన్ని చూశారు అప్లై చేసుకున్న నాయకుడు మధ్యలోనే లేచి వెళ్ళాడు. తీరా రాష్ట్ర ఉపాధ్యక్షుడు సాంబయ్య మాట్లాడుతున్న సందర్భంలో ఇందిరా జై అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. దీంతో అటు వైపు నుండి సాంబయ్య వర్గానికి చెందిన నాయకులు సాంబన్న జై అంటూ నినాదాలు చేశారు.

అయితే వేదికపై ఉన్న నాయకునికి తెలుగు స్పష్టంగా రాకపోయేసరికి ఆయనకు ఏమి చేయాలో తోచలేదు ఇది గమనించిన జిల్లా అధ్యక్షుడు, కొంతమంది ముఖ్య నాయకులు నినాదాలను ఆపే ప్రయత్నం చేశారు కానీ అక్కడ జరిగింది కొంతమంది నాయకులకు మాత్రమే కాంగ్రెస్ పార్టీలో స్థానం ఉంది మీదా వారికి లేదు అన్నట్టుగా వ్యవహరించారని ఇది సరి అయిన విధానం కాదని టికెట్ ఎవరికి వచ్చిన ఇక్కడ ఉన్న కడియం శ్రీహరిని ఓడించాలని లక్ష్యంతో సమావేశం ఏర్పాటు చేశామని కానీ ఆ లక్ష్యం స్పష్టంగా కనిపించడం లేదంటూ సాంబయ్య వర్గానికి చెందిన కార్యకర్తలు నాయకులు అంటున్నారు. ఇప్పటికైనా అధినాయకత్వం ఎవరికి టికెట్ ఇస్తారని వేచి చూడకుండా టికెట్ ప్రకటించాలని అయితే దీంతో కొంత గొడవలు సద్దుమనవుతాయని పార్టీలో ఉన్న వారు ఉంటారు పార్టీలో నుండి పోవలసిన వారు వెళ్ళిపోతారంటూ ఆది నాయకత్వానికి సవాల్ విసిరుతున్నారు.

పార్టీలో కొందరికి కాకుండా అందరినీ కలుపుకుపోయే విధంగా ఉంటేనే కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని లేకపోతే ఇన్ని రోజులు కష్టపడిన కార్యకర్తలకు నిరాశే కలుగుతుందని ఇది కేవలం నాయకత్వ లోపంతోటే జరుగుతుందని వారు అంటున్నారు. రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి స్టేషన్ ఘన్పూర్ పైన ప్రత్యేక దృష్టి పెట్టి వారిని బుజ్జగించి ఒకరికి టికెట్ రావడంతో మిగతావారు నిరాశపడకుండా ఏకతాటిపైకి తీసుకువెళ్తారని భావిస్తున్నామని కాంగ్రెస్ చెందిన సీనియర్ నాయకులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు.

# బడుగుల ఆశాజ్యోతి కేసీఆర్...



**నర్మెట్ట, సెప్టెంబర్ 1, మనం న్యూస్ :** పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గా నిలిచారని ఎంపీపీ తేజ వద్ద గోవర్ధన్ అన్నారు మల్కాపేటకు చెందిన బానోత్ శంకర్ నాయక్ గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతుండగా విషయం తెలుసుకున్న ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి శస్త్ర చికిత్స నిమిత్తమై రూపాయలు ఒక లక్ష 25 వేల ఎల్ఓసి చెక్కును ఎంపీపీ తేజావత్ గోవర్ధన్ కు అందజేయగా ఆయన మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో శంకర్ నాయక్ శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఎండి ఖాజా మొహీనుద్దీన్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు చింతకింది సురేష్ మండల సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షుడు రామిని శివరాజ్ గుప్తా, పార్టీ కోఆర్డినేటర్ నీరెడ్డి సుధాకర్, మల్కాపేట సర్పంచ్ బానోతు రజిత రవి, పిఏసిఎస్ డైరెక్టర్ గడ్డం పరశురాములు, బిఆర్ఎస్వి మండల అధ్యక్షుడు ఎల్లబోయిన నరేష్, సీనియర్ నాయకులు బెదదమ్ సుధాకర్, గుగులోతు కృష్ణ, శనిగరం నరేష్, కుర్ర రాజకుమార్, బానోతు సుమన్, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలి



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 1, మనం న్యూస్ :** పిఆర్టియు టిఎస్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు చెన్నారావుపేట మండల శాఖ ఆధ్వర్యంలో సిపిఎస్ విధానాన్ని నిరసిస్తూ నల్ల బ్యాడ్జీలు ధరించి మండల వ్యాప్తంగా అన్ని పాఠశాలలోని ఉపాధ్యాయులు విధులకు హాజరు కావడం జరిగింది.అనంతరం మధ్యాహ్న భోజన సమయంలో సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలని కోరుతూ చెన్నారావుపేట తహసిల్దార్ కి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఆర్ టియుటిఎస్ జిల్లా అధ్యక్షులు ఈదునూరి రవీందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానంలో కొనసాగుతున్న ఉద్యోగులు సామాజిక ఆర్థిక భద్రతను కోల్పోయి అభద్రతాభావంతో పనిచేస్తున్నారని, వారికి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసి మరొక్క మారు ముఖ్యమంత్రి ఉద్యోగుల పక్షపాతిగా నిలవాలని కోరారు. మండల అధ్యక్షులు పూజారి సురేందర్ మాట్లాడుతూ ఉద్యోగ రంగంలో ఉన్న అతిపెద్ద సమస్య ప్రస్తుతం సిపిఎస్ అని, దేశవ్యాప్తంగా ఈ విధానాన్ని వ్యతిరేకిస్తూ ఉద్యోగులు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తున్నారని, ఇటీవల రాజస్థాన్, హిమాచల్ ప్రదేశ్, పంజాబ్, చత్తీస్గడ్, ఝార్ఖండ్ ప్రభుత్వాలు సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని ఆయన కోరారు.

## మొదటి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న చల్ల నారాయణరెడ్డి



**కాటారం, సెప్టెంబర్ 1, మనం న్యూస్ :** మహాదేవపూర్ మండల కేంద్రానికి చెందిన బండారి అద్విత-చంద్రశేఖర్ల కుమార్తె శ్రీలోష్ట మొదటి జన్మదిన వేడుకల్లో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, కాటారం పిఏసిఎస్ చైర్మన్ చల్ల నారాయణరెడ్డి శుక్రవారం పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.

## లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి -ఎస్సై అభినవ్



**కాటారం, సెప్టెంబరు1, మనం న్యూస్ :** లోక్ అదాలత్ కక్షిదారులు సద్వినియోగం చేసుకొని త్వరితగతిన కేసులను పరిష్కరించుకోవాలని కాటారం ఎస్సై ఎం అభినవ్ శుక్రవారం అన్నారు. ఉచిత న్యాయ సేవాధికార సంస్థ 01-09-2023 నుండి 09-09-2023 వరకు జేఎఫ్ సీఎం భూపాలపల్లి కోర్టులో నేషనల్ లోక్ అదాలత్ ఉందని ఎస్సై పేర్కొన్నారు. యాక్సిడెంట్ కేసులు, కొట్టుకున్న కేసులు, చీటింగ్ కేసులు, వివాహానికి సంబంధించిన కేసులు, చిన్న చిన్న దొంగతనాలు, ఇతర రాజీ పడదగా కేసులు లోక్ అదాలత్ లో పరిష్కరించుకోవాలన్నారు. "రాజీమార్గమే- రాజమార్గమని" ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

## కళాకారుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**లింగాల ఘనపురం, సెప్టెంబర్ 1, మనం న్యూస్ :** జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం నారాయణపురం గ్రామానికి చెందిన కళాకారుడు బిచ్చాల నరసింహులు పెద్ద కుమార్తె శ్రావణి ఇటీవలే మరణించగా శుక్రవారం కాంగ్రెస్ సాంస్కృతిక సేన రాష్ట్ర కార్యదర్శి నేలపోగుల గ్రామ ఎంపిటిసి గుగ్గిళ్ల నర్సయ్య ఆ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయంగా 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. ఆయన వెంట కాల్లా శ్రీను, మల్లేష్, సుధాకర్, సురేష్, రాములు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు .

# వివోఏలకు 8000 వేల వేతనాలు పెంచిన సీఎం కేసీఆర్

### వివోఏల ఆధ్వర్యంలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



**హసన్‌పర్తి, ఆగస్టు 1 మనం న్యూస్ :** తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రామాలలోని మహిళా సంఘాలలో పనిచేస్తున్న వివో ఏ లకు 8000 వేల రూపాయలు వేతనం పెంచడంతో గురువారం హసన్‌పర్తి మండల కేంద్రంలోని సెర్ప్ శాంతి మండల సమైక్య కార్యాలయంలో వివోఏ లు కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం నుండి 5000 రూపాయలు, వివో నుండి 3000 రూపాయలు చెల్లిస్తామని ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కలిసి ప్రకటించినట్లు వివో ఏల జిల్లా అధ్యక్షులు బొక్క బిక్షపతి తెలిపారు. వేతనంతో పాటు వివోఏ లకు యూనిఫామ్ బ్యాంకు లింకేజీ ఇన్సెంటివ్ పిఆర్సి అండ్ ఐడి కార్డ్స్ ఇస్తామని తెలిపినట్లు అన్నారు. ఈ విధంగా ప్రభుత్వం ప్రకటించిన సందర్భంగా గురువారం శాంతి మండల సమైక్య కార్యాలయంలో సీఎం కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బండి రజని కుమార్, బిఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చిర్ర తిరుపతి గౌడ్, ఏపీ డి శ్రీనివాస్, డిపిఎం ప్రకాష్, ఏపీఎం ప్రభాకర్, సీసీ లు అరుణ, సదానందం వివోఏ ల మండల అధ్యక్షులు కవిత ఎమ్మెస్ ఓబి అనీఫా వివిధ గ్రామాల వివోఏలు పాల్గొన్నారు.

## బాలికపై అత్యాచారం చేసిన

# నిందితులను కఠినంగా శిక్షించాలి

### -మావోయిస్టు పార్టీ జేయండబ్ల్యూపి డివిజన్ కమిటీ కార్యదర్శి వెంకటేష్


భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)
జయశంకర్-మహబూబాబాద్-వరంగల్ (2)-పెద్దపల్లి (J.M.W.)
డివిజన్ కమిటీ
పత్రికా ప్రకటన తేదీ: 1-9-2023
ఆగస్టు 14న పెద్దపల్లి జిల్లా అప్పన్నపేట కు వచ్చిన వలస కూలీ మైనర్ బాలిక నమ్రత పై అత్యాచారం చేసిన హంతకులను వెంటనే శిక్షించాలి

**వెంకటాపురం, నుగూరు, సెప్టెంబర్ 1, మనం న్యూస్ :** పొట్టకూటి కోసం కూలి పనులకు మధ్యప్రదేశ్ ప్రాంతం నుండి వలస వచ్చిన మైనర్ బాలికపై తెలంగాణలోని పెద్దపల్లి జిల్లాలో కొందరు దుర్మార్గులు అత్యాచారం చేసిన ఘటనపై మావోయిస్టు పార్టీ స్పందించింది. ఈ మేరకు శుక్రవారం సోషల్ మీడియాలో ఓ ప్రకటన విడుదల చేశారు, బ్రతుకుతెరువు కోసం పక్క రాష్ట్రం నుండి పెద్దపల్లి జిల్లా అప్పన్నపేట గ్రామంలో రియల్ ఎస్టేట్ వెంచర్లు కూలిపండ్ల నిమిత్తం వచ్చిన మైనర్ బాలికను ముగ్గురు వ్యక్తులు బలవంతంగా అత్యాచారం చేయడం దారుణం అని మావోయిస్టు పార్టీ జేఎండబ్ల్యుపి డివిజన్ కమిటీ కార్యదర్శి వెంకటేష్ అన్నారు. మైనర్ బాలిక నోటిలో గుడ్డలు కుక్కి అత్యాచారం చేయడంతో బాలికకు తీవ్ర రక్తస్రావమై తమ స్వగ్రామం వెళ్లే క్రమంలో మృతి చెందడం చాలా దారుణం అన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ నాయకత్వంలో ఇటువంటి సంఘటనలు జరుగుతున్నాయన్నారు. బీఆర్ఎస్ పార్టీ పరిపాలనలో పీడిత ప్రజలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. వివిధ రాష్ట్రాల నుంచి దళారులు వలస కూలీలను ఒప్పందాలు చేసుకొని పెద్దపల్లి ప్రాంతం నుండి కమాన్పూర్ ప్రాంతం వరకు ఇటుక బట్టీల్లో కార్మికులు గాను, రియల్ ఎస్టేట్ వెంచర్లలో కూలీలు గాను పనిచేయించుకుంటూ వెట్టి చాకిరి చేయించుకుంటున్నారని ఆరోపించారు. గతంలోనూ ఈ ప్రాంతానికి వచ్చిన వలస కూలీలపై అత్యాచారాలు, హత్యలు జరిగిన సంఘటనలు ఉన్నాయని తెలిపారు. రియల్ ఎస్టేట్ వెంచర్లు కూలి పని చేస్తున్న నంబర్ తను ఓ వ్యక్తి తన ఇంటి వద్ద పని ఉందని మేస్త్రి గోపాలకు చెప్పి తీసుకువెళ్లి మరో ముగ్గురు వ్యక్తులతో కలిసి నోటిలో గుడ్డలు కుక్కి అత్యాచారం చేసి పెద్దపల్లి బస్టాండ్ లో వదిలి వెళ్లిపోయారని తెలిపారు. అక్కడ మైనర్ బాలికను గుర్తించిన అప్పన్నపేట గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు గుర్తించి రియల్ ఎస్టేట్ వెంచర్ వద్ద ఉన్న మైనర్ బాలిక అక్క బావల వద్దకు తీసుకువెళ్లి అప్పగించారని వివరించారు. జరిగిన విషయాన్ని బాధితులు మేస్త్రి గోపాలకు తెలుపగా ఈ విషయాన్ని ఎవరికన్నా చెబితే చంపేస్తామని బెదిరించాడని వెంకటేష్ తెలిపారు. మైనర్ బాలికకు రక్తస్రావం అవుతున్న కనీసం పోలీసులకు సమాచారం తెలపకుండానే వాహనంలో మధ్యప్రదేశ్ కు పంపించివేయగా తీవ్ర రక్తస్రావంతో బాలిక మార్గమధ్యంలోనే మృతి చెందిందని తెలిపారు. సుదూర ప్రాంతం నుండి పనులకు ఇక్కడికి వలస రావడంతో వారికి ఎవరు మద్దతు తెలపలేదని, యాజమాన్యం వారిపట్ల అసభ్యంగా వ్యవహరించడం, ఎక్కువ పని గంటలు పని చేయించుకోవడం, ఏం మాట్లాడినా కొట్టడం, తిట్టడం, బెదిరించడం, అణచివేయడం, హత్యలు, అత్యాచారాలు చేయడం జరుగుతుందని తెలిపారు. యాజమాన్యాలకు బీఆర్ఎస్ నాయకులు, పోలీస్ అధికారులు మద్దతు ఉండడంతో ఏం చేసినా చెల్లుబాటు అవుతుందని మిర్రవీగుతూ ఇటువంటి ఘటనలకు పాల్పడుతున్నారని వెంకటేష్ ఆరోపించారు. నమ్రిత ఘటన అందులో భాగంగానే జరిగిందన్నారు. ఈ ప్రాంతంలో హత్యలు, అత్యాచారాలు నిత్యకృత్యం అయిపోయాయని విమర్శించారు. కేంద్రంలో బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం అభివృద్ధి పథంలో ప్రపంచంలోనే ఐదవ స్థానంలో ఉన్నామని ప్రగల్భాలు పలుకుతూ దేశంలో ఇటువంటి సంఘటనలకు కారకులవుతున్నారని విమర్శించారు. మధ్యప్రదేశ్ రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ అనేకమంది కూలీలు పొట్ట చేత పట్టుకొని కుటుంబాలను వదిలి ఉపాధి కోసం తెలంగాణ రాష్ట్రానికి వస్తున్నారని అన్నారు. వలస కూలీలకు ఈ దేశంలో ఎక్కడికి వెళ్లిన రక్షణ లేదన్నారు. భేటీ పడావో బేటి బచావో నినాదం అటకెక్కిందన్నారు. వలస కూలీలు దేశంలో ఎక్కడకు పనికి వెళ్లిన భయం భయంగా బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీసే పరిస్థితులు నెలకొన్నాయని విమర్శించారు. రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి సామ్రాజ్యవాద విధానాలను అమలు చేస్తూ దోపిడీ చేస్తున్నారని విమర్శించారు. ఈ దోపిడీ విధానాలు అర్థం కాకుండా ఉండాలంటే యువతీ, యువకులకు యువకులను పోరాటాల నుండి పక్కదారి పట్టించడానికి సామ్రాజ్యవాద విష సంస్కృతిని పెంపొందిస్తున్నారని ఆరోపించారు. 10 సంవత్సరాల వయసు వారి నుండి ముసలి వాళ్ల వరకు గంజాయి, కొకైన్, డ్రగ్స్, మద్యం వంటి అలవాట్లకు బానిసలు చేస్తున్నారని విమర్శించారు. పాలకవర్గాల దోపిడీని వారికి అర్థం కాకుండా చేయడమే వీరి ప్రధాన లక్ష్యమని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఏ చిన్న సంఘటన జరిగినా అందరికీ తెలిసే విధంగా లక్షలాది ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారని, సామాన్య మానవులు ఏ తప్పు చేసిన అవి వెంటనే సీసీ కెమెరాలు రికార్డు అవుతాయని వెంకటేష్ అన్నారు. పోలీసులు, ప్రభుత్వ అధికారులు, రాజకీయ నాయకులు, వారి అనుచరులు ఎటువంటి అక్రమాలు చేసిన అవి మాత్రం సీసీ కెమెరాలో రికార్డు కాని పరిస్థితులు తెలంగాణలో నెలకొన్నాయని అన్నారు. నమితను అత్యాచారం చేసి పెద్దపల్లి బస్టాండ్ లో వదిలి వెళ్ళిన వ్యక్తులను సీసీ కెమెరాలు రికార్డు కాకపోవడం విడ్డూరమన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవ దానికి, నమ్రిత్ అత్యాచారం ఘటనను పక్కదారి పట్టించడానికి, అత్యాచార నిందితులు, మేస్త్రి గోపాల్ కలిసి ప్రైవేట్ వాహనంలో హడావిడిగా మధ్యప్రదేశ్ తరలించి మైనర్ బాలిక ఎలుకల మందు తాగి మరణించిందని నమ్మించడానికి ప్రయత్నించారని ఆరోపించారు. నమ్మృత అత్యాచార ఘటనకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని, ఘటనకు కారకులను వెంటనే శిక్షించాలని జయండబ్ల్యూపి డివిజన్ కమిటీ కార్యదర్శి వెంకటేష్ డిమాండ్ చేశారు.

### ముఖ్యమంత్రి గారు వైద్య ఆరోగ్య శాఖ

# ఉద్యోగులందరిని వెంటనే రెగ్యులర్ చేయండి



**వరంగల్, సెప్టెంబర్ 1, మనం న్యూస్ :** వైద్య ఆరోగ్య సంఘాల ఐక్యవేదిక వరంగల్ ఉమ్మడి జిల్లా సమావేశం 01.09.2023 రోజున వరంగల్ జిల్లా అధ్యక్షులు ఆర్ ప్రకాష్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఐక్యవేదిక సెంట్రల్ కోర్ కమిటీ నాయకులు బానోతు నెహ్రూ చంద్ నాయక్, బత్తిని సుదర్శన్ గౌడ్ హాజరై మాట్లాడుతూ ముఖ్యమంత్రి అనేక సందర్భాలలో స్వయంగా ఇచ్చిన మాట ప్రకారం వైద్య ఆరోగ్యశాఖలో గత 20 సం. లపై బడి పని చేస్తున్న కాంట్రాక్టు, (2 వ ఏఎన్ఎం లు, యూరోపియన్ ఏఎన్ఎం లు, ఫార్మసిస్ట్ లు, ల్యాబ్ టెక్నీసియ్యన్లు, ఎన్‌హెచ్ఎం లో పని చేస్తున్న అన్ని క్యాడర్స్ ఉద్యోగులు) ఔట్సోర్సింగ్ అన్ని కేడర్స్ ఉద్యోగులను సుప్రీంకోర్టు జడ్జిమెంట్ ప్రకారం సమాన పనికి సమాన వేతనాలు ఇవ్వాలని, ఎన్‌హెచ్ఎం లో పనిచేస్తున్న అన్ని క్యాడర్ల ఉద్యోగులకు మణిపూర్, హిమాచల్ ప్రదేశ్, ఒరిస్సా, రాష్ట్రాల్లో చేసిన విధంగానే తెలంగాణ పనిచేస్తున్న అన్ని క్యాడర్స్ ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, 510 జీవోలో లేని క్యాడర్ ఉద్యోగులకు కూడా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని,100 శాతం గ్రాస్ సాలరీ ఇవ్వాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ లో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులకు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు ఇవ్వాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దు చేసి డాక్టర్స్ మాదిరిగా ఎటువంటి ఎగ్జామ్ లేకుండా అందరిని రెగ్యులర్ చేయాలని ముఖ్యమంత్రి ని డిమాండ్ చేసారు.

నేషనల్ హెల్త్ మిషన్ లో పనిచేస్తున్న దాదాపు 16 వేల పైబడి (ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్స్, బస్తీ దావకానాలు, పల్లె దావఖానాలు, ఆర్‌బిఎస్‌కే, ఆయుష్, యూపీహెచ్‌ఎస్సి, 104, టీ హబ్, ఐడిఎస్పి, ఎస్‌టిఎల్‌ఎస్, డైక్, బ్లడ్ బ్యాంక్, ఎన్ఆర్‌సి కౌన్సిలర్స్, ఎన్‌సిడి, ఇంకా అన్ని కాడర్స్) ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, అలాగే హెల్త్ ఇన్సూరెన్స్, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ సమావేశంలో ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు గుగులోత్ వీరేందర్, కె విద్యాసాగర్, హనుము నాయక్, కె సంపత్, డి రవీందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేటర్‌గా గెలిచిన అభివృద్ధిలో శూన్యం

### బిఆర్ఎస్ పార్టీ కాంటెస్ట్ కార్పొరేటర్ గణిపాక కల్పన



**హసన్‌పర్తి, ఆగస్టు 1, మనం న్యూస్ :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఒకటవ డివిజన్ లో బిజెపి అభ్యర్థి కార్పొరేటర్ గా గెలిచిన డివిజన్ అభివృద్ధిలో మాత్రం శూన్యమని బిఆర్ఎస్ పార్టీ కాంటెస్ట్ కార్పొరేటర్ అభ్యర్థి గణిపాక కల్పన విజయ్ అన్నారు. గురువారం ,1 డివిజన్ పెగడపల్లిలో డివిజన్ అధ్యక్షులు నరెడ్ల శ్రీధర్ ఆధ్వర్యంలో గణిపాక కల్పన విజయ్ పాల్గొని విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఒకటవ డివిజన్ కార్పొరేటర్ గా ఎన్నికల్లో గెలిచి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్న అభివృద్ధిలో మాత్రం శూన్యమన్నారు. డివిజన్లో ఎక్కడ కూడా అభివృద్ధి చేసిన దాఖలాలు లేవని ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా బిజెపి కార్పొరేటర్ పరిస్థితి ఉందన్నారు. ఏ ఒక్క రోజు కూడా డివిజన్లో ఉన్న సమస్యలను పట్టించుకున్న పాపాన పోలేదని తట్టెడు మట్టి పోసిన దాఖలాలు లేవు అని తెలిపారు. ఇదివరకు వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు ఆరూరి రమేష్ ప్రత్యేక చొరవతో పెగడపల్లి గ్రామంలో 90 కోట్ల నిధులతో నిరంతరము ఎస్సీ ,బీసీ కాలనీలకు ప్రతి గల్లీకి సిసి రోడ్లు డ్రైనేజీలు ఏర్పాటు చేసినవె తప్ప బిజెపి కార్పొరేటర్ వెలకబెట్టింది ఏమీ లేదని దుయ్యబట్టారు. కూడా నిధులతో ఎమ్మెల్యే ఆరూరి రమేష్ డివిజన్ పై ప్రత్యేక చొరవ తీసుకొని గుండ్ల సింగారం కాకతీయ కెనాల్ నుండి పెగడపల్లి గ్రామం మెయిన్ రోడ్డుకు ఎనిమిది కోట్ల నిధులు మంజూరు చేయించారని త్వరలోనే పనులు ప్రారంభిస్తామని తెలిపారు బిజెపి షాడో కార్పొరేటర్ దేవరకొండ అనిల్ ధర్నాలు నిర్వహించి మా బిజెపి పార్టీ పోరాటం చేస్తేనే రోడ్డు మంజూరు అయ్యిందని ఇది వారి ఖాతాలో వేసుకోవాలనే కపట నాటకంతో చేస్తున్న పని అని మండిపడ్డారు. దమ్ముంటే ఒకటవ డివిజన్ కు మీ కేంద్ర ప్రభుత్వం సహాయంతో డివిజన్కు ప్రత్యేక నిధులు తీసుకురావాలని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ గణిపాక విజయ్ కుమార్, పిఏసిఎస్ చైర్మన్ చల్లా గోపాల్ రెడ్డి, వైస్ చైర్మన్ నన్నబోయిన కుమార్ యాదవ్, మాజీ ఎంపీటీసీ మెరుగు ప్రభాకర్, డివిజన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిద్ధార్ధలో ఘనంగా డ్రైవర్స్ డే వేడుకలు



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 1, మనం న్యూస్ :** చెన్నారావుపేట .మండల కేంద్రంలోని సిద్ధార్థ గురుకుల హైస్కూల్లో శుక్రవారం డ్రైవర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల హెచ్ఎం కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో డ్రైవర్లు కేక్ కట్ చేసి సీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డ్రైవర్స్ యూనియన్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు పాశం మల్లికార్జున్ మాట్లాడుతూ ప్రతి డ్రైవర్ రోడ్డు భద్రత నియమాలను పాటిస్తూ జాగ్రత్తగా వాహనాలను నడపలన్నారు .వాహనా లను అతివేగం నడిపి ప్రాణాల మీదకు తీసుక రావద్దని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్లు కనుగుల వేణు. లక్కరాజు టేకుల స్వామి, మంచాల రఘు, భాదవత రమేష్, అన్న పోయిన అనిల్ కుమార్, అజ్మీర ప్రశాంత్ ,ముప్పటి స్వామి, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## కదలిరండి కదం తొక్కుదాం



**నర్మెట్ట, సెప్టెంబర్ 1, మనం న్యూస్ :** కదలిరండి కదం తొక్కుదాం అమరులను స్మరించుకుందాం వారి ఆశయాలకు ప్రాణం పోద్దాం అంటూ బిజెపి మండల శాఖ అధ్యక్షుడు ధరావత్ రాజు పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ 76 ఏళ్ళు గడిచిన సందర్భంగా స్వతంత్ర ఉద్యమంలో పాల్గొని అమరులైన వారికి దేశ రక్షణ కోసం ప్రాణాలు కోల్పోయిన వీర సైనికులకు మృత్యర్థం ఢిల్లీలో నిర్మించనున్న స్ఫూర్తి వానం కోసం ప్రతి గ్రామం నుండి మట్టి సేకరిస్తున్నామని తెలిపారు .అందులో భాగంగా శుక్రవారం మండలంలోని గ్రామాలు ఆలయాల ప్రాంగణాల నుండి సేకరించిన మట్టిని స్మృతి వ నంనిర్మాణం కోసం పంపించనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు బండి శ్రీనివాస్ ,మండల శాఖ అధ్యక్షులు మాజీ అధ్యక్షుడు ఫాదర్ కరుణాకర్, రెడ్డి భూతా అధ్యక్షులు పాతూరు నారాయణరెడ్డి, కొన్ని రాజు ,రాజబోయిన జహంగీర్, ధరావత్ దేవేందర్ ,రవి, బ్రహ్మాచారి, కొమురెల్లి, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎస్ ను రద్దు చేయాలి.

### -పిఆర్‌టియు ప్రధాన కార్యదర్శి ఉడుత రాజేందర్.



**నల్లబెల్లి, సెప్టెంబరు 01, మనం న్యూస్:** పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర శాఖ ఆదేశానుసారం నల్లబెల్లి మండల శాఖ సిపిఎస్ ను రద్దు చేయాలని పెన్షన్ విద్రోహ దినంగా పాటిస్తూ నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేస్తూ విధులకు హాజరై భోజన విరామ సమయంలో తహసిల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ కరీం కి వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమం ఉద్దేశించి పిఆర్టియు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నకిరెడ్డి మహేందర్, ఉడుత రాజేందర్ మాట్లాడుతూ.. ఉద్యోగ, ఉపాధ్యాయులకు పెను శాపంగా పరిణమించిన కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (%జూూ%) ఇటీవల హిమాచల్ ప్రదేశ్,ఝూర?ండ్, పంజాబ్, చత్తీస్గడ్ రాష్ట్రాలు రద్దు చేయడం జరిగిందని అదే తరహాలో తెలంగాణలో ముఖ్యమంత్రి కేసీఆర్ రద్దుచేసి ఓ పి ఎస్ ను అమలుపరిచి ఉద్యోగ ఉపాధ్యాయులకు సామాజిక భద్రత కల్పించి, ఉద్యోగుల పక్షపాతిగా వ్యవహరించాలని అన్నారు, లేని పక్షంలో సిపిఎస్ ను రద్దు పరిచే వరకు పిఆర్టియు ఉద్యమం కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు పోలోజు బిక్షపతి, ఏ రామచంద్రు, సిహెచ్ తిరుపతిరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు జక్కుల సుభాష్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు పీరాల మల్లయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు కేవీ నర్సయ్య, స్థానిక నల్లబెల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ రామస్వామి, మండల మాజీ అసోసియేట్ అధ్యక్షులు పి బద్రీనాదం, ఉపాధ్యాయులు రాంబాబు, బుచ్చన్న సిఆర్పిలు వెంకటయ్య, రవి, ఐ ఈ ఆర్ పి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.